ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.21.11.24 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండురోజుల హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ సాయంత్రం ఒక భక్తి చానెల్ నిర్వహించే కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు.
2. హైదరాబాద్ లో నాలుగు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవం-లోక్ మంథన్ సాంస్కృతిక ప్రదర్శనను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ ఉదయం లాంఛనంగా ప్రారంభించారు.
3. రాష్ట్రంలో విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టిసారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
4. రాష్ట్రంలో రాగల ఏడు రోజుల్లో చలి తీవ్రత పెరిగి శ్వాస సంబంధమైన ఫ్లూ వ్యాపించే అవకాశాలు ఉండటంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది.

-----------------------------

**రాష్ట్రపతి:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటనపై ఈ సాయంత్రం హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ సాయంత్రం ఒక భక్తి చానెల్ నిర్వహించే కోటి దీపోత్సవంలో రాష్ట్రపతి పాల్గొనున్నారు. నాల్గవ అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవం- లోక్

మంథన్ ను రాష్ట్రపతి రేపు ఉదయం లాంఛనంగా ప్రారంభించనున్నారు. కాగా, రాష్ట్రపతి హైదరాబాద్ పర్యటనలో నగరంలోని రాజ్ భవన్ లో బాసచేయనున్నారు. మరిన్ని వివరాలు మా ప్రతినిధి లక్ష్మి అందిస్తున్నారు.

ఇలా ఉండగా, లోక్ మంథన్ ముగింపు ఉత్సవానికి RSS చీఫ్ మోహన్ భాగవత్ హాజరుకానున్నారు. పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు, పలు రంగాల ప్రముఖులు, మేధావులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. హైదరాబాద్ శిల్పారామం లో నాలుగు రోజులు జరిగే అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవం లో భాగంగా మాజీ ఉపరాష్ట్రపతి M వెంకయ్య నాయుడు ఈ ఉదయం చలనచిత్ర, సాంస్కృతిక ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G. కిషన్ రెడ్డి హాజరయ్యారు.

**(MSL)**

----------------------------

**ముఖాముఖీ-ఉప ముఖ్యమంత్రి**

ప్రజల అభివృద్ధి కోసమే ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టిసారించిందన్నారు. ప్రణాళిక ప్రకారమే అంతర్జాతీయ పాఠశాలల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్లో నేడు 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి హాజరయ్యారు. సమస్యలపై ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలను రిష్కరించేందకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలతో ముఖ్యమంత్రి,

మంత్రులు మమేకం అవుతున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. దేశానికే అదర్శంగా నిలిచేలా రాష్ట్రంలో కులగణన జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే వేలాది ఉద్యోగాల భర్తీ చేపట్టామని తెలిపారు.

**(డెస్క్)**

-----------------------------

**డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్**

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కేటాయించేందుకు సమగ్రమైన నివేదిక ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ చైర్మన్ బి. వెంకటేశ్వర రావు తెలిపారు. నిన్న కమిషన్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, బీసీ మేధావుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. కమిషన్ బృందం ఇప్పటివరకు ఐదు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి అక్కడి ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు, బీసీ కుల సంఘాలు, మేధావుల నుంచి సమాచారం తీసుకుందని తెలిపారు.

**(పీఎస్)**

--------------------------------

**వరంగల్ -బీసీ కమిషన్ బహిరంగ విచారణ**

కాగా రాష్ట్రంలో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బహిరంగ విచారణ ప్రారంభమైంది. ఈ రోజు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బీసీ డెడికేటెడ్ కమిషన్ బహిరంగ విచారణలో కుల సంఘాల

ప్రతినిధులు, ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఈ బహిరంగ విచారణలో కమిషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి సైదులుతో పాటు, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**(వరంగల్ జిల్లా పీటీసి)**

----------------------------

**మత్స్యకార దినోత్సవాలు**

ప్రపంచ మత్స్యకార దినోత్సవాలను రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈ ఉదయం హైదరాబాద్ లో ప్రారంభించారు. సచివాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో MP అనీల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫిషరీస్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, TGIIC చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, మత్స్యకారులు పాల్గొన్నారు.

**(డెస్క్)**

-----------------------------

**REV. IFFI**

55వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం గోవాలో నిన్న సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమైంది. కళాకారులు ఈ సందర్భంగా ప్రదర్శించిన కళారూపాలు ఆహుతులను మంత్రముగ్దులను చేశాయి. కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వీని వైష్ణవ్ ప్రసంగిస్తూ.. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు ఈ చలన చిత్రోత్సవం ఒక ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. యువత ప్రతిభను ఈ

కార్యక్రమాలు మెరుగుపెట్టేందుకు దోహదం చేస్తాయని చెప్పారు. సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ఈ సందర్బంగా మాట్లాడుతూ... తమ శాఖ ప్రారంభించిన ఏక గవాక్ష వ్యవస్థ ద్వారా సినీ చిత్రీకరణ సత్వర అనుమతులకు దోహదం కలుగుతున్నదని అన్నారు. ఈ రోజు ఈ చలన చిత్రోత్సవంలో భాగంగా పలు చిత్రాల ప్రదర్శనలు ఇతర కార్యక్రమాలు జరుగుతున్నాయి.

**NSD**

-------------------------------

**సిరిసిల్ల-డీజీపీ**

శాంతిభద్రతల సంరక్షణలో దేశానికి ఆదర్శవంతంగా తెలంగాణ పోలీసింగ్ నిలుస్తుందని, ఆధునిక సాంకేతికత సహాయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీస్ శాఖ ముందంజలో ఉందని, రాష్ట్ర డిజిపి జితేందర్ అన్నారు. సిరిసిల్లలో నూతనంగా నిర్మించిన జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ నుంచి ద్రుశ్యమాధ్యమం ద్వారా ప్రారంభించారు. అనంతరం సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథరెడ్డితో కలిసి డీజీపీ జితేందర్ కార్యాలయంలోని పలు విభాగాలను ప్రారం భించారు. పోలీసు వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రాష్ట్రంలో మెరుగైన భద్రత వ్యవస్థను నెలకొల్పినట్టు తెలిపారు.

**(పీటీసీ, సిరిసిల్ల)**

-----------------------------

**ధాన్యం కొనుగోలు-కమిషనర్ చౌహన్**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు మేలు కలుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ అన్నారు. నిన్న సాయంత్రం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడి పేటలోని కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించారు. కేంద్రంలో ఆరబోసిన దాన్యం తేమను పరిశీలించారు. నాణ్యమైన ధాన్యం విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు రైతు బ్యాంక్ ఖాతాలో వెంటనే జమ చేస్తున్నట్లు వెల్లడించారు..

**(పిటిసి, మంచిర్యాల)**

------------------------------

**TELANGANA - HEALTH ADVISIORY**

రాష్ట్రంలో గత మూడు రోజులుగా చలి తీవ్రత పెరిగింది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పడిపోడుతున్నాయి. మెదక్ జిల్లాలో నిన్న అత్యల్పంగా 11.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనందని హైదరాబాద్ వాతావరణ కేంద్ర తెలిపింది. కాగా రాగల ఏడు రోజుల్లో చలి పెరిగి శ్వాస సంబంధమైన ఫ్లూ వ్యాపించే అవకాశం ఉండటంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ వైరస్ వల్ల జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంది. గర్భిణులు, ఐదేళ్లలోపు పిల్లలు, 65 ఏళ్లు పైబడిన పెద్దవారు, తీవ్రమైన జబ్బులు ఉన్నవారు ఈ లక్షణాలతో జ్వరం వస్తే  వైద్యున్ని సంప్రదించాలని

కోరింది. తక్షణ సహాయానికి 108 అత్యవసర వాహన సౌకర్యం వినియోగించుకోవాలని ప్రభుత్వం తెలిపింది.

**NSD**

----------------------------------

**సిరిసిల్ల-గ్రంథాలయాలు**

గ్రంథాలయాల ద్వారానే నైతిక విలువలతో కూడిన పౌరులు తయారవుతారని, రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంధాలయంలో నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రశంశ పత్రాలు అందజేశారు.

**( పిటిసి, రాజన్న సిరిసిల్ల)**

----------------------------

**సంగారెడ్డి-గ్రంథాలయాలు**

సంగారెడ్డి జిల్లాలోని ప్రతి గ్రంథాలయానికి కొత్త పుస్తకాలు త్వరలో కొనుగోలు చేయనున్నట్లు జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు జి అంజయ్య తెలిపారు.పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొని వివిధ పోటీలలో గెలుపొందిన 60 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**( SANGAREDDY PTC)**

--------------------------------